# సభాపతి ఎన్నిక అనంతరం శాసనసభను ఉద్దేశించి

# గౌ.సభాపతి వెలువరించిన ప్రసంగం

***

మిస్టర్ స్పీకర్ ః ఈరోజు 22 మంది సభ్యులు మాట్లాడారు.

ఈ సందర్భంగా సభా నాయకుడు శ్రీ జగన్మోహన్ రెడ్డి గారు, మిగిలిన ప్రతిపక్ష నాయకులు మరియు మీరందరూ కూడా ఏకగ్రీవంగా సభాపతిగా సభను నిర్వహించమని నాకు అవకాశం కల్పించినందుకు మీ అందరికీ హృదయపూర్వకమైన ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

గౌరవ ముఖ్యమంత్రివర్యులకు, గౌరవ ప్రతిపక్షనేతకు, గౌరవ శాసనసభ్యులకు, గౌరవ ఉప ముఖ్యమంత్రులకు, అందరికీ ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

ఈ సభలో మనం చాలా సీరియస్‌గా ఆలోచించాల్సిన తరుణం ఇది. దేశంలో శాసనసభా విలువలు ఎలా తరుగుతున్నాయో, శాసనసభలో జరుగుతున్నటువంటి సంఘటనలు చూస్తున్నాము. ఈ పరిస్థితుల్లో ఈ సభ నన్ను సభాపతిగా ఎన్నుకోవడం ఒకవిధంగా 'it is a testing point to me'. నాకు సవాలుగా ఉండే సమస్య ఇది.

సభా నాయకుడు కచ్చితంగా దీనిని overcome అవుతారన్న విశ్వాసంతో ఈ ప్రతిపాదన తెచ్చినపుడు, దానికందరూ ఏకగ్రీవంగా ప్రతిపాదించినపుడు, నాలో కాన్ఫిడెన్స్ వచ్చింది 'yes I can do it' అని.

ప్రస్తుత పరిస్థితులను చూస్తున్నప్పుడు కొంత బాధగానే ఉంది. ఈ సభలోనే ఎందరో మహానుభావులు - అయ్యదేవర కాళేశ్వర రావు గారు, బీ.వీ. సుబ్బారెడ్డి గారు, మావలంకర్

గారు, పిడతల రంగారెడ్డి గారు, వేమారెడ్డి గారు, నారాయణ రావు గారు, కోన ప్రభాకర్ రావు గారు, రామచంద్రారెడ్డి గారు, ఈ స్థానాన్ని అలంకరించి విశిష్ట సాంప్రదాయాలు సృష్టించారు.

ఈ సభ రాజ్యాంగపరంగా ఉన్న అంశాలకంటే మన పూర్వీకులు సృష్టించిన సంప్రదాయాలపై డెబ్బై, ఎనభై శాతం నడుస్తోంది. వారు కన్వెన్షన్లను establish చేశారు. There are lot of instances. ఈ సభను నడపడానికి ఉన్నతమైన సంప్రదాయాలు ఏవిధంగా ఉండాలి, ఎంత హుందాతనంగా ఉండాలి అనేటటువంటి అంశాలపై వాళ్లు ఇచ్చిన కన్వెన్షన్స్ ద్వారా మనం నేర్చుకోవాల్సిన అవసరం ఉంది.

పైగా ఈ సభలో చాలామంది సభ్యులు నూతనంగా ఎన్నికైనటువంటి వారు ఉన్నారు. వారు 100మంది సభ్యులకు పైగా ఉన్నారు. వాళ్లు అవకాశం కోసం సహజంగానే పట్టు పడ తారు. "మాకు అవకాశమివ్వండి. మేము నూతనంగా ఎన్నిక అయ్యాం. మాకు మా ప్రజా సమస్య లున్నాయని చెప్పి వారు అడుగుతున్నప్పుడు, సీనియర్ శాసనసభ్యులు వక్కింత తగ్గి, వారికి అవ కాశం ఇచ్చే పరిస్థితిని కల్పించాల్సిన బాధ్యత ఈ సభకు ఉంది".

తరువాత నాకు అనిపిస్తుంది. మనం ఈ శాసనసభ వ్యవస్థను ఎక్కడకు తీసుకెళ్లబోతున్నాం? శాసనసభ స్పీకర్‌గా ఎన్నో సత్‌సాంప్రదాయాలు, ఉన్నత విలువలను నెల కొల్పి ముందుకు నడిపించాల్సిన పరిస్థితుల్లో మనకు ఈ దేశంలోని ఇతర రాష్ట్రాల్లో గానీ, మన రాష్ట్రంలో కానీ జరిగినటువంటి సంఘటనల వల్ల శాసనసభ్యుల మీద ప్రజలు నమ్మకాన్ని కోల్పోయేటువంటి పరిస్థితులు ఏర్పడ్డాయి. శాసనసభ వ్యవస్థ మీదే ప్రజలు నమ్మకం కోల్పోతే; ఈ వ్యవస్థను ఎలా రక్షించగలుగుతాం? ఇందాక పెద్దలు ప్రసాదరావుగారు చెప్పారు– వ్యవస్థల పట్ల ప్రజలకు నమ్మకం పోతే ప్రజాస్వామ్య వ్యవస్థ పూర్తిగా ప్రమాదంలో పడుతుందని, శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్‌గారు మాట్లాడుతూ చెప్పారు – ఈ సభ నిర్వహణలో ఎక్కడైనా లోపాలు జరిగి రాజ్యాంగ వ్యతిరేకంగా dilutions జరిగినప్పుడు, మనపైన న్యాయస్థానాలకు వెళ్తు

న్నారు. మన నిర్ణయాలను న్యాయస్థానాలు సమీక్షించే పరిస్థితి వచ్చినప్పుడు ఈ సభ ఎందుకు? కాబట్టి అలాంటి పరిస్థితి ఎన్నడు కూడా రాకూడదని భావించి, గతంలో విశిష్ట వ్యక్తులు establish చేసిన కన్వెన్షన్స్‌ని మనం యథాతదంగా నిర్వర్తించాల్సిన అవసరముంది.

ఇవన్నీ కూడా మనకు రాజ్యాంగం కల్పించింది. Judiciary, Executive, Legislative Assembly, Parliamentary Democracy and Press. ఇవి ప్రజాస్వామ్యానికి నాలుగు స్తంభాలు. ఇవి ఒకదాని మీద ఒకటి overlap అయ్యే పరిస్థితి వచ్చినప్పుడు సామాజిక ఘర్షణ ప్రారంభమవుతుంది. ఆ ఘర్షణ ఎక్కడ ల్యాండ్ అవుతుందో కూడా మనకు తెలియదు. అసలు మొదట మన మీద ప్రజలకు విశ్వసనీయత రావాలి. మనం ఎన్ని అనుకున్నా, ఎన్ని చెప్పినా మనం విశ్వసనీయత కోల్పోయే వ్యవస్థలుగా ఇలాగే కొనసాగితే ప్రజల ముందు చేతులు కట్టుకునే పరిస్థితి వస్తుంది. People have started discussions and they are at cross junctions. They are talking about our bona fides.

ఇవాళ మనకు Anti Defection Law ఉన్నప్పటికి కూడా ఆ బిల్లును మనం enforce చేయలేనటువంటి శాసన వ్యవస్థ మనకు అవసరమా? This is my straight question.

స్పీకర్‌గా ఎవరు ఉన్నారనేది కాదు. శాసనసభకు కొన్ని రాజ్యాంగ పద్ధతులు అంశాలు, conventions, Constitutional Laws ఉన్నాయి, వాటన్నిటినీ మనం గౌరవించాలి. అన్నింటి కంటే స్పీకర్‌కి విచక్షణాధికారాలు ఉన్నాయి. అవి ఎప్పుడు, ఏవిధంగా తీసుకోవాలో మీరందరూ చెప్పినటువంటి ఈ సభనే నాకు అనుభవాన్ని ఇచ్చింది. ఆరు దఫాలు శాసనసభలో ఉన్నాను. ప్రతిపక్ష మరియు పాలకపక్ష శాసనసభ్యుడిగా ఉన్నాను, మంత్రిగా పనిచేశాను. కాబట్టి I have acquired lot of experience. I know how to deal with these issues. Inspite of that, శాసనసభలోకి కొత్తగా వచ్చినందుకు నూతన ఉత్సాహంతో మనం ఉన్నాం. ఏవైనా, ఎక్క

డైనా లోపాలు ఉంటే, దానిని మనం సెటిల్ చేసుకుందాం. అందుకే సభ అంటే ఏమిటి ; సభ మర్యాదలంటే ఏమిటి; సభా గౌరవం అంటే ఏమిటి; అది ఏవిధంగా ఉండాలనే దాని మీద శిక్షణా తరగతులను కూడా మనం నిర్వహించబోతున్నాం. ఖచ్చితంగా నిష్ణాతులైనటువంటి experts తో ఆ సభను నిర్వహిస్తాం.

మనం కూడా తెలుసుకోవాలి. శాసనసభ అంటే ఏమిటి? మన మీద అపూర్వమైన నమ్మకం ఉంచి ప్రజలు 175 మందిని ఎన్నుకున్నారు. ఆ నమ్మకాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వమ్ము చేయద్దు. ఆగౌరవాన్ని కాపాడుకుందాం. ప్రజాజీవితంలో నైతిక విలువలు పెంపొందించాలంటే ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధి ముందుగా నైతిక విలువలను కాపాడుకోవాలి. అవినీతి రహిత పాలన అందించాల్సిన బాధ్యత ఈనాడు మనందరి మీద ఉంది. దానికి ఈనాడు ప్రభుత్వం కంకణం కట్టుకుని ముందుకు వెళ్లే పరిస్థితి ఉంది. ఈ పరిస్థితిలో ఈనాడు ప్రతిపక్ష సభ్యులు, అలాగే శాస నసభ్యులు సహకరించాల్సిన అవసరముంది.

అసలు ఈ రాజ్యాంగం నుంచి ఈ అంగాలు ఎందుకు వచ్చాయి? మన కోసం మనం ఏర్పాటు చేసుకున్నటువంటి రాజ్యాంగపరమైన అంగాలు శాసనసభకు చాలా ముఖ్యమైనవి. మనమే క్రియేట్ చేసుకున్న ఈ సభ ద్వారా ఆంక్షలు మనకి మళ్లీ వస్తున్నాయంటే... అంతేకదా.. మనం ఏర్పాటు చేసుకున్న ఈ శాసనసభలో రాజ్యాంగం కల్పించిన దాంట్లో ఇవాళ ఈసభ ఆంక్షలు విధిస్తుందంటే మనం ఎక్కడున్నాం? మన ధమనులు, సిరలు మనకు ఎదురు తిరుగు తున్నాయా? మనం నిర్మించుకున్న వ్యవస్థల మీద ఆంక్షలు పెట్టి సస్పెన్షల పర్వం కొనసాగుతోంది. ఈ సభలో నాకంటే కూడా సీనియర్స్, అనుభవజ్ఞులు అయిన సభ్యులు కూడా ఉన్నారు. దీనిమీద ఒక్కసారి మనం పునఃసమీక్ష చేయాల్సిన అవసరం ఉంది. అటువైపుగా శాసనసభ వ్యవస్థను నడిపించాల్సిన అవసరం కూడా ఉంది. ఇంకా సమాజంలో ఇవాళ అనేక సమస్యలు ఉన్నాయి. ఒకవైపు మనిషి చంద్రమండలంలో అడుగుపెట్టినా, జలాంతర్గాములతో సముద్ర గర్భంలో సైతం దూసుకుపోయినా, శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం పెరిగినా, ఇంకా ఇచ్ఛాపురం లాంటి

శ్రీకాకుళం జిల్లాలో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నా; ఆ వ్యాధుల నుండి రక్షించుకోలేనటువంటిది ఈ వ్యవస్థ. ప్రభుత్వాలు దీనిమీద పూర్తిగా ఆలోచించాలి.

అలాగే పెద్దలు శ్రీ కోలగట్ల వీరభద్రస్వామి గారు ఇప్పుడు మాట్లాడారు. వలసలు పోతున్నారు. దీనిమీద చర్చ జరగాలన్నారు. గుడ్. మీరు ఒక ఫార్మ్‌లో రండి. నిజమైనటువంటి తపనతో వలసలు నివారించాలి అనుకుంటే ఆ సమస్యను పరిష్కరించే ఒక మంచి ఆలోచనతో మనం చర్చలు సాగిద్దాం. ప్రజా సమస్యలు అనేకం ఉన్నాయి. నిరక్ష్యరాస్యతతో, నిరుపేదతనంతో కొట్టుమిట్టాడుతున్నటువంటి పరిస్థితి. దానికి ఈసమావేశాలు, మన ప్రభుత్వం ఒక పరిష్కారం ఇవ్వగలిగితే అంతకంటే గొప్ప వ్యవస్థ ఇంకేముంటుంది? అందుకే మహాత్మా గాంధీ అన్నారు. "ఈ సమాజంలో కట్టకడపటి పేదవాడి కన్నీటిని తుడిచేదే నిజమైన ప్రభుత్వం అని". ఆ ప్రభుత్వం వైపు మనం అడుగులు వేయాలి. అదే అంబేడ్కర్ మహాశయుడు కూడా సెలవిచ్చాడు. వ్యవస్థ ఎంత మంచిదైనా, వ్యవస్థ అధిపతి అసమర్థుడై, వ్యవస్థ అధిపతి ఆలోచనలు వ్యవస్థను పతనం చేసే స్థితికి దారితీసినట్లయితే, ఆ వ్యవస్థ మరి బతకదు. దాని ప్రయోజనం శూన్యం అని చెప్పి అన్నారు. అందుకు వీటిమీద మనం ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది. ఖచ్చితంగా ఇవాళ దేశంలో దీనిమీద పెద్ద డిబేటే జరగాల్సిన అవసరం ఉంది. ఆ డిబేట్ ద్వారా పరిష్కారానికి మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అక్షర క్రమంలో ముందకు వెళదాం. మీరందరూ సహకరించండి. తప్పనిసరిగా, ఆ ప్రయత్నంలో ఈనాడు మీరు ఇచ్చిన ఈ అవకాశాన్ని శాసనసభ ద్వారా ఉపయో గించుకొని మనం ఒక పరిష్కార మార్గాన్ని కనుగొందాం.

మన వాళ్లు చాలామంది కొత్తవారు ఉన్నారు. ప్రజా సమస్యలతో రండి. మంత్రులు, ముఖ్యమంత్రిగారు ఇక్కడే ఉంటారు. కాబట్టి మీమీ సమస్యలతో వచ్చి ఈ శాసనసభ ద్వారా వారి దృష్టికి తీసుకువెళ్లండి. మంచి సభ్యులుగా ప్రజా సమస్యల్ని పరిష్కరించే పంథాలో మీ తాలూకు ఆలోచనలతో ముందుకు వెళ్లగలిగితే, ఖచ్చితంగా ఈ శాసనసభకు సార్థకత వస్తుంది. ఇప్పుడు పెద్దలు మాట్లాడుతూ చాలామంది మోరల్స్ గురించి, Anti Defection Law గురించి చెప్పారు.

రైట్, దానికి ఒక కంక్లూజన్ ఎక్కడో ఒక దగ్గర రావాలి. సభా నాయకుడు గారు ఫిరాయింపులను "మేము ప్రోత్సహించం" అని ఒక మాట అన్నారు. I am very happy. ఒకవేళ ఎవరైనా సరే అలాంటి పరిస్థితి వస్తే, రాజీనామా చేసి వచ్చి, గెలిచి, మరలా రావాలన్నది వారి ఆకాంక్ష.

It is certainly a moral thing and a good thing. ఈ Anti Defection Law కు సంబంధించిన problem అనేది నా ఈ ఐదేండ్లలో వస్తుందని నేను అనుకోవడం లేదు. ఎందుకంటే సభా నాయకుడు categorically stated that. మనం దానిని ఆహ్వానిద్దాం.

అది ముఖ్యమంత్రిగారు అన్నారా, ప్రతిపక్ష నాయకుడు అన్నారా అన్నది పక్కన పెడితే, దానిని హుందాగా ఆహ్వానిద్దాం. మనం డిఫెక్షన్‌ను ప్రోత్సహించవద్దు. ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారు. మన ఉచ్ఛ్వాశ - నిశ్వాసలను గమనిస్తున్నారు, మనం వేసే అడుగుల శబ్ధాలను, మన గుండె చప్పుళ్లను వింటున్నారు. వాళ్లకి ఏదైనా తెలియదనుకుంటే పొరపాటు. చీటికి మాటికి ప్రజలు మనతో వాదనలు చేయరు.

సమయం వచ్చినపుడు వారి తీర్పు కచ్చితంగా చెబుతారు. ఆ విధంగా ప్రజలు ఇచ్చిన తీర్పు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనేక సందర్భాలలో జరిగింది. నిన్న కూడా జరిగింది. దయచేసి సభ్యులందరూ కూడా ఒక మంచి శాసనసభ వ్యవస్థ నిర్మాణానికి రాజ్యాంగస్ఫూర్తితో ముందుకు వెళ్లగలగాలి. మనల్ని చూసి ప్రజలు ఒక ట్రెండ్ సెట్ చేయాలి. మనం రోల్ మోడల్‌గా ఉంటే ప్రజలు కచ్చితంగా ఉంటారన్నది నా విశ్వాసం. మనం ఎన్ని అనుకున్నా, మన మీద, మన శాసనసభా వ్యవస్థమీద, నిర్వహణ మీద, మన నిజాయితీ మీద ప్రజలలో మనపైన అనుమానాలున్నాయి. వాటిని పారదోలాల్సిన అవసరం ఉంది. 15వ శాసనసభ నడుం బిగించి ముందుకు వెళ్లి, కోల్పోతున్న విలువలను, నిద్రాణమై ఉన్న నైతిక విలువలను వెన్నుతట్టి మేల్కొలిపి జాతి జనజీవన స్రవంతిలోకి నెట్టగలిగితే ఈ సభకు సార్థకత, ధన్యత చేకూరుతుందని నేను అనుకుంటున్నాను. మనం కచ్చితంగా ఆ దిశలో వెళదాం.

యువరక్తంతో ప్రభుత్వాన్ని నడిపించాలనే సభానాయకుడు, 40ఏళ్ల అనుభవమున్న ప్రతిపక్ష నాయకుడు ఉన్న ఈ సభను నేను అవలీలగా ముందుకు నడిపించగలననే విశ్వాసంతో ఉన్నాను. అయితే ఇవాళ మనవైపు ఎదురుచూస్తున్న ప్రజలకు కొందరికి తాగేందుకు నీరు లేదు. పల్లెటూళ్లలో ఈరోజుకూ రోడ్లు లేవు, విద్యుదీకరణ లేని గ్రామాలున్నాయి కాబట్టి వాటన్నింటి మీద మనం దృష్టి పెట్టాలి. త్రికరణశుద్ధితో, చిత్తశుద్ధితో మనం పనిచేయాల్సిన అవసరం ఉంది. దీనిని మనం విస్మరిస్తే చరిత్ర మనల్ని క్షమించదు, జాతి మనల్ని నమ్మదు. మనం ఎన్ని చెప్పినా వారు వింటారు కానీ వారు చేయాల్సిన పనిని వారు చేస్తారు. పతనావస్థకు చేరుకున్న విలువలను కాపాడాలంటే అందరూ సహకరిస్తేనే సాధ్యపడుతుంది. ఈ సభ ఒక రోల్ మోడల్‌గా, దేశంలోనే ట్రెండ్ సెట్టర్‌గా నిలిపేందుకు మనమందరం కలిసి పనిచేద్దాం. దానికి మీరందరూ సహకరించి, ప్రజ్వాస్వామ్య విలువలను కాపాడాలి. మన దేశ ప్రజాస్వామ్యంలో ఉన్న బ్యూటీ అదే. This is the beauty of Indian parliamentary democracy.

ఎందరో మహానుభావులు త్యాగాలు చేసి సంపాదించిన స్వాతంత్ర్యాన్ని, ఈ వ్యవస్థలను మనం రక్షించుకోవాల్సిన అవసరముంది. వాటిని మనం రక్షించుకోలేకపోతే త్యాగధనుల త్యాగాలు నిష్ఫలమవుతాయి. భారతదేశానికి స్వాతంత్ర్య ఫలాలు అందాలని ఆశించిన మహానుభావుల ఆశయాలు కల్లలు అవుతాయి. ఇవాళ నూతన నాయకత్వంలో ముందుకు వెళ్తున్న ఈ ప్రభుత్వం, అనుభవంతో కూడిన ప్రతిపక్షం కూడా ఈ రెండు విషయాలను పరిగణనలోకి తీసుకోవాలని, ఈ వ్యవస్థలను కాపాడాలని కోరుతున్నాను.

ఇంతకు ముందు శాసనసభ్యులుగా పనిచేసిన చాలా మంది పెద్దలు - పుచ్చలపల్లి సుందరయ్యగారు, చెన్నమనేని రాజేశ్వరరావుగారు, తరిమెల నాగిరెడ్డిగారు, నర్రా రాఘవరెడ్డిగారు లాంటివారు ఈ సభలో సభ్యులుగా ఉన్నారు. ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుంచి విడిపోయి ఆంధ్రరాష్ట్రం ఏర్పడినపుడు టంగుటూరి ప్రకాశం పంతులుగారు, బూర్గుల రామకృష్ణారావుగారు, నీలం సంజీవరెడ్డిగారు, బెజవాడ పాపిరెడ్డిగారు, జలగం వెంగళరావుగారు, బ్రహ్మానందరెడ్డిగారి లాంటి ఎందరో మహానుభావులు ముఖ్యమంత్రులుగా పనిచేశారు.

ఆదర్శవంతమైన బాట మన ముందు ఉంది. అలాగే ప్రజలే దేవుళ్లు, సమాజమే దేవాలయం అన్న ఎన్టీ రామారావుగారు, అలాగే పేదవాడి కన్నీటిని తుడవాలని పార్టీలతో సంబంధం లేకుండా సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఫలాలు అందరికీ అందాలని శాచ్యురేషన్ విధానంలో పరిపాలన సాగించి పేద ప్రజల గుండెల్లో శాశ్వతంగా ఉండిపోయిన మహానేత దివంగత రాజశేఖరరెడ్డిగారు గానీ ఈనాడు మన ముందున్న నిలువెత్తు సాక్ష్యాలు.

వారి నుంచి మనం నేర్చుకోవాలి. కాబట్టి దయచేసి ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని, ప్రభుత్వాధినేత సభానాయకుడిని, ప్రధాన ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడుగారిని నేను కోరేదేమంటే మనం విలువలతో కూడిన విధంగా ముందుకు వెళదాం. అవినీతిరహిత రాష్ట్రాన్ని, అవినీతిరహిత వ్యవస్థను ఛాలెంజ్‌గా తీసుకుని ఈ ప్రభుత్వం ముందుకు వెళ్లాలని అనుకుంటుంది కాబట్టి అందుకు మనందరం సహకరిద్దాం. ప్రభుత్వం తప్పు చేస్తే కచ్చితంగా విమర్శించేందుకు ప్రతిపక్షం ఉంటుంది. ప్రతిపక్షమే తప్పు చేస్తే ప్రజలే ప్రతిపక్ష పాత్ర పోషిస్తారు. Kindly get this point. నేనైతే ఎక్కువ అనుకుంటున్నాను. సభా నాయకుడు కూడా ఈ సభలో ఉన్నారు. బలమైన ప్రతిపక్షం బలమైన ప్రజాస్వామ్యానికి పునాది. అవును నిజమే. మీరందరూ నిబదత్ధతో పనిచేసి సభ నిర్వహణకు చక్కగా సహకరించండి.

ఇవాళ ఒక చిన్న సంఘటనతో మనం విలువైన సభా కాలాన్ని వృథా చేశాం. సభ నిర్వహణకు రోజుకు రూ.6లక్షలు ఖర్చు అవుతుంది. ఇది ఎవరిది? ప్రజల నుండి ట్యాక్సుల ద్వారా వసూలు చేస్తున్నటువంటిది. కాబట్టి దయచేసి అర్థవంతమైనటువంటి మీనింగ్‌ఫుల్ డిస్కషన్స్‌తో, ప్రజలకు ఉపయోగపడే విధంగా చర్చలు చేసి మనమందరం కూడా ఈనాడు ఈ వెల్ఫేర్ స్టేట్ వైపు, సంక్షేమ రాష్ట్ర నిర్మాణంలో ప్రగతి సాధించే విషయంలో, అభివృద్ధిని సాధించే విషయంలో మనమందరం కలిసి అడుగు వేద్దాం. నిబ్బరంగా, నమ్మకంతో, కాన్ఫిడెన్స్‌తో మనముందున్న సమస్యలను మనం కచ్చితంగా డీల్ చేద్దాం. అందుకు ఈ సభ వేదికగా ఉపయోగించుకోండి. మనమందరం కలిసి ముందుకు వెళితే సాధించలేనిది లేదని నేను నమ్ముతున్నాను.  కాబట్టి మనం సంక్షేమ రాష్ట్ర నిర్మాణానికి, రాష్ట్ర ప్రగతికి, రాష్ట్ర అభివృద్ధికి

మనమందరం ముందుకు వెళదామని, అవినీతిరహిత సమాజ నిర్మాణానికి ఇటు ప్రభుత్వం గానీ, అటు ప్రతిపక్షం గానీ అందరం కూడా కలిసి పనిచేయాలని నేను మీ అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను.

నాకు ఈనాడు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. నా జీవితంలో మొట్ట మొదటిసారిగా ఒక రాజ్యాంగబద్ధమైన వ్యవస్థకు అధిపతిగా నాకు అవకాశం వచ్చింది. ఈ సభలో నేను సభాపతిగా ఉన్నా చెప్పాల్సిన అవసరముంది. నన్ను పిలిచి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు "మిమ్మల్ని సభాపతిగా నియమించాలని అందరం అనుకుని ఈ ఆలోచనకు వచ్చాము" అని చెప్పారు. మీరు ఉంచిన గురుతరమైన బాధ్యతను తప్పనిసరిగా నిర్వర్తిస్తాను. మీ నమ్మకాన్ని, సభ నమ్మకాన్ని నేను కాపాడుకుంటానని అందుకోసం ప్రయత్నం చేస్తానని, అందుకు సభ్యులందరూ సంపూర్ణ, సహాయ సహకారాలు అందించాలని కోరుకుంటున్నాను.